SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.



ఆంధ్రపత్రిక

302144



Regd. No H 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 165

విజయవాడ, గురువారం 16-9-1965 THE ANDHRA PATRIKA MORNING * * 4 పుటలు : 8 పైసలు

సియాల్‌కోట విభాగంలో కీలకమైన రైలుమార్గం మన సేనల వశం

పాక్ రక్షణ వ్యవస్థలో పెద్ద గండి: సియాల్‌కోట-పస్రూర్ల మధ్య రైళ్లు బంద్

పాకిస్తాన్‌కు 284 టాంకులు, 54 విమానాలు నష్టం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15: ఇంతవరకు భారత్ వైపు సంభవించినకొద్దీ నష్టంతో పోల్చుకుంటే పాకిస్తాన్ సైనికులను, ఆయుధ సామగ్రిని విశేషంగా కోల్పోయింది.

ఇంతవరకు పాకిస్తాన్ 54 విమానాలు కోల్పోయింది. భారతీయ దళాలు పట్టుకున్న 34 టాంకులతో సహా 284 టాంకులను నష్టపోయింది.

ఆగస్టు 5 వ తేదీనుంచి సెప్టెంబర్ 13 వ తేదీవరకు 16 మంది పాకిస్తానీ ఆఫీసర్లు, 1831 మంది ఇతర హోదాలలోనూ మరణించారు. ఏడుగురు ఆఫీసర్లతో సహా 320 మంది పట్టుబడ్డారు.

భారత్‌వైపున 37 మంది ఆఫీసర్లతో సహా 612 మంది చనిపోయారు. టాంకుల నష్టం 50—60 మధ్య ఉంటుంది.

150 మంది భారత పౌరుల మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15: పాకిస్తాన్ విమానాలు పొరప్రాంతాలపై విచక్షణా రహితంగా బాంబులు వేసి పలితంగా పంజాబ్, రాజస్థాన్, పంజాబ్ లలో ఇప్పటివరకు మొత్తం 150 మంది పౌరులు మరణించారు. మరి 260 మంది గాయపడ్డారు.

కసూర్-లాహోర్ మార్గంలో పెక్కు స్టేషన్లపై దాడి: సైనికసామగ్రి దగ్ధం

లాహోర్ రంగం పోరాటంలో స్తబ్ధత: సప్లయిలు అందక పాక్ సేనలో కలవరం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:

జమ్మూ-సియాల్‌కోట రంగంలో మన సేనలు పాకిస్తాన్ రక్షణ వ్యూహంలో ఒక కీలకమైన సియాల్‌కోట పాస్రూర్ రైల్వే మార్గాన్ని వశపరచుకొన్నాయి

సియాల్‌కోటకు ఉత్తరంగా నాలుగు మైళ్ళ వరకు చొచ్చుకువచ్చిన మన సైన్యాలు మెఱుపు వ్యూహంలో ఆగ్నేయదిశకు మళ్ళి ఈ రైలు మార్గాన్ని వశపరచుకున్నాయి.

భారత సరిహద్దు సమీపంలోని నారోవాల్‌కు వెళ్ళే మార్గంలో సియాల్‌కోటకు ఆగ్నేయంగా 21 మైళ్ళ దూరంలో పాస్రూర్ ఉంది నారోవాల్ నుంచి లాహోర్‌కు రైలుమార్గం ఉంది

సియాల్‌కోట్—పాస్రూర్ రైల్వే లైను భారత సేనల అధీనంలో ఉండడంతో, ఈ రెండు ప్రాంతాలకు మధ్య రైళ్ల రాకపోకలను మన సేనలు పూర్తిగా నిరోధించగలవని అధికార వర్గాల వారు చెప్పారు.

ఇది అనుబంధ రైలు మార్గమే అయినప్పటికీ, దీని రక్షణకు సంబంధించి పాకిస్తాన్ వారు ఎక్కువగా వినియోగిస్తోంది.

ఈ రంగంలో భారత సేనలు ఇంకా పురోగమనం సాగిస్తున్నవని అధికార వర్గాల వారు చెప్పారు.

సెప్టెంబర్ 7—14 తేదీల మధ్య యీ రంగంలో 81 పాకిస్తాన్ టాంకులను పనికి రాకుండా చేశారు.

సియాల్‌కోట—పాస్రూర్ లైన్‌లో భారత పదాతి దళంకూడాముందుకు సాగుతూ కాసూర్—రాయ్‌పిండి, కాసూర్ రైల్వే స్టేషన్‌లను దగ్ధం చేశారు. ఇందువల్ల యీ స్టేషన్‌ల వద్ద గల సైనిక సామగ్రి నిల్వలకు తీవ్రమైన నష్టం సంభవించింది.

భారత సైన్యం లాహోర్ రంగంలో పాకిస్తాన్ సైనికులను ఎదుర్కొని శత్రువుకు చాలా నష్టం కలుగ జేసింది. కాసూర్, లాహోర్ మధ్య ఒక వంతెనకు కూడా మన దళాలు నష్టం కలుగజేశాయి.

నిన్న అంతా మన దళాలు తీవ్రంగా పోరాటం జరిపాయి. కాసూర్—లాహోర్ రోడ్డుపై పాకిస్తాన్ సైనికులను మన దళాలు ఎదుర్కొని, కనీసం 34 శకటాలను ధ్వంసం చేశాయి.

లాహోర్ రంగంలో కొంత స్తబ్ధత ఏర్పడింది. గత కొద్ది రోజులుగా తిన్న దెబ్బల నుంచి కోలుకొనేందుకు పాకిస్తానీయులు ప్రయత్నిస్తున్నారు.

ముఖ్యంగా సరఫరాలు లేక పోవడం వల్ల, పాకిస్తాన్ సైనిక వ్యవస్థ చెప్పుకోదగినంతగా దెబ్బ తిన్నదని యీ రంగం నుంచి వచ్చిన వార్తల వల్ల తెలుస్తోంది.

కాసూర్ రంగంలోని భారత సేనలు తమ వ్యూహంలో చేసిన పర్దుబాట్ల వల్ల లాహోర్ రంగంలో అనేక టాంకులను నాశనం చేయడానికీ, స్వాధీనం చేసుకొనడానికీ అవకాశం కలిగింది.

భారత వైమానిక దళం నిన్న శత్రు సైనిక లక్ష్యాలపై దాడులు జరిపింది.

లాహోర్ రంగంలో మన సేనలు చెక్కు చెదరకుండా ఉన్న ఆర్. సి. ఎల్. తుపాకులు వాళ్ళింటిని స్వాధీనం చేసికొన్నాయి.

ఆదంపూర్ విమానాశ్రయంపై నిన్న రాత్రి పాకిస్తాన్ విమానాలు దాడి చేసినప్పుడు పాకిస్తాన్‌కు చెందిన బి—57 బాంబర్ విమానం ఒకదానిని పడగొట్టారు.

తిత్వాల్ రంగంలో మన సేనలు తమ పరిస్థితిని యింకా మెరుగు పరుచుకొంటున్నాయి. ఈ రంగంలో పాకిస్తాన్ సైనికులు తమకు తామే ఆక్రమించిన స్థావరాలకు పోతున్నారు. మన సేనలు తమ పరిస్థితిని సులభంగా చక్కదిద్దు కొనడానికి ఇది సహాయ పడింది.

విద్రోహులకు పాకిస్తాన్ విమానాల ద్వారా సరఫరాలు అంద జేస్తూండగా, మన సైన్యాలు రెండు చోట్ల యీ విమానాన్ని కనుగొని, ఆయుధాలు, మందుగుండుతో పాటు ఒక లారీ ఆహార ధాన్యాలను స్వాధీనం చేసుకొన్నాయి.

24 గంటలలో 24 టాంకుల ధ్వంసం

కసూర్— సియాల్‌కోట రంగంలో గత24 గంటలలో 24 పాకిస్తానీ టాంకులు ధ్వంసమైనవి. వాటిలో నాలుగు పాటన్ టాంకులు. ఈ టాంకులలోసగం విమాన దాడులలో ధ్వంసమైనవి.

కసూర్ రంగంలో 13 టాంకులు, మిగిలినవి సియాల్‌కోట రంగంలోను ధ్వంసమైనవి.



అప్రతిహతంగా రక్షణ చర్యల కొనసాగింపు

అయూబ్ ప్రకటన దృష్ట్యా శ్రీ శాస్త్రి స్పష్టీకరణ: యుద్ధ విరమణ ఒప్పందం కుదరలేదని ప్రకటన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 15:

రావల్పిండిలో నేడు జరిగిన ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ చేసిన వ్యాఖ్యానాలను బట్టి, మన సాయుధ దళాలు రక్షణ కార్యకలాపాలను అప్రతిహత శక్తితో కొనసాగించవలసి వున్నదన్న విషయం అందరికీ తేటతెల్లమౌతున్నదని, ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నే డిక్కడి అన్నారు.

ప్రధాని చేసిన ఈ ప్రకటన ఆకాశవాణిలో ప్రసారమైంది.

దక్షరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో చర్చల సందర్భంగా, పోరు విరమణకై ఎట్టి అంగీకారము కుదరలేదని ప్రధాని చెప్పడంచారు.

—o—

శుక్రవారంనాడు

భద్రతా మండలి సమావేశం

సమితి కార్యాలయం, సెప్టెంబర్ 15: భారత్—పాకిస్తాన్ వివాదంపై చర్చకు భద్రతామండలి శుక్రవారంనాడు సమావేశం కావచ్చునని మండలి వర్గాలవారు నేడిక్కడ చెప్పారు.

దీనిని గురించి తమకు ఇష్టాగోష్ఠిగా సూచించడం జరిగిందని, అయితే రేపు థాంట్ తిరిగివచ్చి, భద్రతామండలికి నివేదిక సమర్పించిన తర్వాత మాత్రమే లాంఛన ప్రాయంగా ఈ తేదీ నిర్ణయింపబడగలదని వీరు చెప్పారు.

ఈనెల భద్రతామండలి అధ్యక్షుడైన ఆర్థర్ గోల్డ్‌బర్గ్ శుక్రవారం ఉదయం కాని, మధ్యాహ్నంకాని ఈ సమావేశం జరగాలని మండలి ఇతర సభ్యులకు సూచించినట్టు తెలుస్తున్నది.

శత్రు పాటవం నిర్మూలన

భారత్ లక్ష్య సాఫల్యం: అధికార ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15: పాకిస్తాన్ ఇంతవరకు జరిగిన పోరాటంలో భారత్ స్థూలంగా తన లక్ష్యాలన్నిటిని సాధించిందని అధికార ప్రతినిధి ప్రకటించారు.

పాకిస్తాన్ భూభాగాన్ని ఆక్రమించడమే భారత్ లక్ష్యంకాదు. శత్రు సైనిక యంత్రాంగాన్ని పోరాటంలోకి రప్పించి, గట్టిగా దెబ్బ కొట్టడమే మనం ఉద్దేశించిన లక్ష్యం. పరిహద్దు అన్నిరంగాలలో జరిగిన పోరాటంలో మనం ఆశించిన లక్ష్యాన్ని సాధించాము.

యుద్ధఉద్యోగంలోత్యా మన లక్ష్య మేమిటని ప్రశ్నించగా, శత్రుచర్యలపై ఆధారపడి ఏనాటికానాడు అది మారుతుంటుందని, ఆయన సమాధానం చెప్పారు. రేపు, లేక ఆపురుసటిరోజు మన లక్ష్యమేమిటో, ఇప్పుడు తాను చెప్పజాలనని ఆయన అన్నారు. యుద్ధ రంగ లక్ష్యాలను అక్కడ పోరాటం నడుపుతున్న సేనాపతులు నిర్ణయించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

మొత్తంమీద పరిస్థితి "చాలా అనుకూలంగా వున్నది". మనసేనల తీవ్రదాడులకు పూర్తిగా దెబ్బతిన్న పాకిస్తాన్ బలాలు ఇప్పుడు ఉపిరి సలుపుకొంటున్నట్లు కనిపిస్తున్నది. మన సేనలు వారికి అట్టి అవకాశాన్ని ఇచ్చాయి. ఇంతవరకు సాధించిన ఫలితాలకు భారత్ సంతృప్తిచెందింది అని ఆయన అన్నారు.

లాహోర్‌కు ఆరు మైళ్ళ దూరంలో మన సేనలు

లాహోర్‌రంగంలో పరిస్థితిని గురించి ప్రశ్నించగా, మనసేనలు ఇప్పుడు ఇచోజిల్ కాలువ తూర్పునైపున నాఖ్‌కు లాహోర్‌కు మధ్యన వున్నాయనీ, అంటే లాహోర్‌కు 6, 7 మైళ్ళ దూరంలో వున్నాయని ఆయన వివరించారు.

పాకిస్తాన్‌కు 284 టాంకులు, 54 విమానాలు నష్టం

జోధ్‌పూర్ ప్రాంతంపై 40 బాంబులు

పంజాబ్‌లో పెక్కుచోట్ల విమానదాడులు

జైపూర్, సెప్టెంబర్ 15:

పాకిస్తాన్ విమానాలు, గత రాత్రి నేటి ఉదయం కూడా జోధ్‌పూర్ ప్రాంతంపై భారీఎత్తున, విచక్షణారహితంగా అగ్నివర్షాన్ని కురిపించాయి

శత్రు విమానాలు జోద్‌పూర్ ప్రాంతంపై ఆరేడుసార్లు విహరించి, మథియా గ్రామంపైన, జోద్‌పూర్ పరిసర ప్రాంతాలపైన 40కి పైగా బాంబులను వేశాయి.

దీనివలన కొంత మంది ప్రజలు స్వల్పంగా గాయపడినారని అధికార ప్రతినిధి నేడిక్కడ తెలియజేశారు.

శ్రీనగర్ విమానాశ్రయంపై తిరిగి శత్రువు దాడి

శ్రీనగర్, సెప్టెంబర్ 15: పాకిస్తాన్‌కు చెందిన నాలుగు సాబర్‌జెట్ విమానాలు తిరిగి నిన్న మధ్యాహ్నం శ్రీనగర్ విమానాశ్రయంపై దాడికి వచ్చాయి. అయితే విమాన విధ్వంసక శతఘ్ని దళాలు వెంటనే కాల్పులు జరిపి శత్రు విమానాలను పారద్రోలాయి.

పాకిస్తాన్ జెట్ విమానాలు కొన్ని రాకెట్ బాంబులను ప్రయోగించినవని, తత్ఫలితంగా ఒక శకటం దెబ్బతిన్నదని అధికార పూర్వకంగా తెలియ వచ్చింది. ఇతరత్రా నష్టమేమీ జరుగలేదు.

మొన్నటి నుంచి శ్రీనగర్‌పై పాక్ విమానాలు చేసిన దాడులలో నిన్నటిది మూడవది.

బియాస్ వంతెన విధ్వంసానికి పాక్ విమానాల విఫలయత్నం

అమృత్‌సర్, సెప్టెంబర్ 15 : అతి ముఖ్యమైన బియాస్ వంతెనను విధ్వంసం చేసే ఉద్దేశ్యంతో పాకిస్తాన్ విమానాలు గత కొంది రోజులలోను పంజాబ్ రంగంలో పలుసార్లు దాడి చేశాయి. అయితే భారత్‌కు చెందిన విమాన విధ్వంసక శతఘ్ని దళాలు సమర్థవంతంగా పని చేయడం వల్ల శత్రువు లక్ష్యం నెరవేరలేదు.

పంజాబ్‌లో పెక్కు చోట్ల పాక్ విమాన దాడులు

చండీఘర్, సెప్టెంబర్ 15 : హల్వారా ఆదంపూర్, ఏ జాన్‌కోట ప్రాంతాలపైన, జాలంధర్, అమృత్‌సర్ పట్టణాల మీద, అమృత్‌సర్ జిల్లాలోని భిఖివిండే అనే గ్రామంపైనా పాక్ విమానాలు నేటి ఉదయం దాడులు జరిపాయి. సాంగ్రూర్ జిల్లాలోని సాంగ్రూర్. బార్నాలా రంగాలపై కూడా శత్రు విమానాలు దాడికి వచ్చాయి.

శత్రు విమానాలు బాటాలా ప్రాంతంపై ఆరు బాంబులు, భిఖివిండ్ గ్రామంపై కొన్ని బాంబులు వేశాయి.

శత్రు విమానాలు ఆదంపూర్ పై నేడు ఉదయం ఏడున్నర గంటలకు దాడి జరిపాయి. మన విమాన విధ్వంసక శతఘ్నుల కాల్పులకు పాక్ విమానమొకటి ఆల్వాల్ పూర్ వద్ద నేల కూలింది. ఆ విమానం

మిగతా 3 వ పేజీలో

పాక్ షరతులవల్లనే థాంట్ దౌత్యం భగ్నం

స్వరణ్ సింగ్ ప్రకటన: పోరు విరమణకు భారత్ షరతులు విధించలేదని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:

భారత, పాకిస్తాన్ దేశాలమధ్య జరుగుతున్న సాయుధ పోరాటం తుదముట్టించేందుకు సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ చేసిన ప్రతిపాదనలకు భారత్ సుముఖతనే వ్యక్తపరచిందనీ, పాకిస్తాన్ ఆయనకు నిరాశను కలిగించిందనీ, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నే డిక్కడి అన్నారు.

సమితి ప్రధాన కార్యదర్శితో చర్చల సందర్భంగా, పోరు విరమణకు అంగీకారమేదీ కుదరలేదని ఆయన అన్నారు.

పాకిస్తాన్ చేసిన త్రిసూత్ర ప్రతిపాదనకు భారత దేశంలో అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్‌లనుంచి వైదొలగి పొమ్మనేదే, మన సమాధానమని ఆయన ఉద్ఘాటించారు.

సమితి ప్రధాన కార్యదర్శి, భారత ప్రధానికి మధ్య, ఉథాంట్‌కు పాకిస్తాన్ అధ్యక్షునికి మధ్య నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలు నేటి రాత్రి ప్రచురణకు విడుదల చేయబడతాయని ఆయన చెప్పారు.భారత ప్రధాన కైఖరిని సమితి ప్రధాన కార్యదర్శికి విస్పష్టంగా తెలియజేశాము, అయితే పోరు విరమణకు అది ఒక షరతుగా మనం పేర్కొనలేదు.

పోరు విరమణ జరగకపోయినా ఇప్పటి ప్రయత్నాలు కొనసాగింపు: థాంట్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 : ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ ఒక ప్రకటన చేస్తూ, భారత్ పాకిస్తాన్‌ల మధ్య పోరు నాపికి ముగింపును ఇంకా సాధించక పోయినప్పటికీ, యుద్ధ విరమణ సాధనకై సమ్రదాయులు చేసే ప్రయత్నాలను మానుకో నవసరంలేదని చెప్పారు.

"మనం త్వరలోనే మంచి రోజులను చూడవచ్చునన్న ఆశాభావాన్ని, విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

భారత్, పాకిస్తాన్‌ల నాయకులతో చర్చలు జరిపిన అనంతరం ఉథాంట్ ఇక్కడి విలేఖరులతో మాట్లాడుతూ గత వారంలో భారత్ పాకిస్తాన్‌లు రెండింటిలో కూడా పోరాటాన్ని నిలుపు చేయాలనే కాంక్ష పెరిగినదని తాము నమ్ముతున్నామన్నారు.

"నేను చేసిన విజ్ఞప్తికి ఉభయ ప్రభుత్వాలు యిచ్చిన సమాధానాల వల్ల నాకు పై నమ్మకం కల్గింది. నాకు నా కృషి విషయంలో ప్రోత్సాహం లభించింది." అని ఆయన తెలిపారు.

ఉథాంట్ ఈ ప్రకటనను ముందుగానే సిద్ధం చేసుకొని పత్రికా గోష్ఠిలో చదివారు.

"గతకొద్దిరోజులలోను ఉభయదేశాలలోను నిర్మాణాత్మకంగా చర్చలు జరిపాను; ఇవి ప్రయోజనకరంగాఉన్నాయని థాంట్ అన్నారు. వివరించారు.

ఏది ఏమైనా సరే యుద్ధ విరమణలేదు

పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ప్రకటన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 15:

పాకిస్తాన్ భారత దేశంతో జీవన్మరణ సమస్యను ఎదుర్కొంటున్నదని పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ నేడు రావల్పిండిలో పేర్కొన్నారు

భారత్‌తో వివాదంలో ప్రయోజనకరమైన యుద్ధ విరమణ, గౌరవప్రదమైన ఒప్పందం అవసరమని ఆయూబ్‌ఖాన్ చెప్పారు

ఏది ఏమైనా సరే పోరాటం కొనసాగగలదని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ చెప్పినట్లు ఆకాశవాణి వార్తల ద్వారా తెలుస్తున్నది. శ్రీ అయూబ్‌ఖాన్ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఈ విషయం వెల్లడించారు.

భారత్—పాకిస్తాన్‌ల మధ్య యుద్ధ విరమణ జరగడానికి, కాశ్మీర్ సమస్యపై గౌరవ ప్రదంగా పరిష్కార మవుతుందనే హామీ ఉండాలని శ్రీ అయూబ్‌ఖాన్ చెప్పినట్లు లండన్‌లో ప్రసారమైన పాక్ రేడియో వార్తల వల్ల తెలుస్తున్నది.

పాకిస్తాన్—భారత్‌ల మధ్య యుద్ధం ఎవరికీ క్షేమకరం కాదని, తాను స్పష్టం చేయగోరుతున్నానని అయూబ్‌ఖాన్ అన్నారు. "ఈ పోరాటంవల్ల భారత్‌కు లభించేదేమిటో నాకు తెలియదు" అన్నారాయన.

కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ జరగాలన్న తన వాదానికి పాకిస్తాన్ కట్టుబడి వుంటుందని ఆయన అన్నారు.

స్వతంత్ర కాశ్మీర్ నిర్మాణాత్మకమైన ప్రతిపాదన అని తాను విశ్వసించడం లేదని, ఆయన చెప్పారు.

విజ్ఞప్తి ప్రతిపదికపై యుద్ధవిరమణ జరుగగలదని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు. "ఈ సైనికచర్యలు మాపై బలవంతంగా రుద్దబడినవి. సైనిక నిర్ణయాలు

(మిగతా 3 వ పేజీలో)

లక్షపై జనాభాగల పట్టణాలలో రేషనింగ్

ఫిబ్రవరి 1 వ తేదీ నుంచి అమలు చేయడానికి రాష్ట్రమంత్రివర్గం నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 15: జంట నగరాలలో జనవరి1వ తేదీనుంచి, రాష్ట్రంలో లక్షకుపైగా జనాభాగల ఇతర పట్టణాలలో ఫిబ్రవరి 1 వ తేదీ నుంచి ఆహార ధాన్యాల రేషనింగ్ అమలు జరపడానికి ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గం నేడు తీర్మానించింది.

సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

రాజధాని నగరంగాక రేషనింగ్ అమలు జరిగే ఇతర పట్టణాలు : విశాఖపట్నం, కాకినాడ, రామచంద్రపురం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, వరంగల్, విజయపురి, కొత్తగూడెం వంటి పారిశ్రామిక కేంద్రాలలో కూడా రేషనింగ్ అమలులోకి వస్తుంది.

రేషనింగ్ అమలు జరిగే ప్రాంతాలలో తలకు 8 అవున్సుల బియ్యం, 2 అవున్సుల గోధుమ, సరఫరా చేస్తారు. 200 రూపాయలు లోపు ఆదాయం గలవారికి వ్యక్తికి మరొక 2 అవున్సుల అదనంగా బియ్యం లభింపజేయాలని కూడా తీర్మానించారు. ఈ ప్రాంతాల్లో జొన్నలు యదేచ్ఛగా రవాణాకు, కొనుక్కోడానికి అభ్యంతరం వుండదు. పప్పులు తగినన్ని సహకార సంఘాల రిజిస్ట్రార్ ద్వారా సరఫరా చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పాళీపై పాక్ విమానాలు

జైపూర్, సెప్టెంబర్ 15 : నేటిరాత్రి ఎనిమిది గంటలకు ఎనిమిది పాకిస్తానీ విమానాలు రాజస్థాన్‌లోని పాళీమీదుగా ఎగురుతూ కనిపించినట్టు అధికారయుతంగా తెలియవచ్చింది.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, సెప్టెంబర్ 15:

పారంభం ధర	29.68
ముగింపుధర	

భారతి

భారతి సంపాదక శాఖలో సబ్-ఎడిటర్ ఉద్యోగమునకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము.

సాహిత్యంలోనూ, ఆధునిక సాంఘిక శాస్త్రాలలోనూ బాగా ప్రవేశం ఉన్న యువకులే దరఖాస్తులు పెట్టుకోవలెను. పత్రికా వ్యాసంగంలో పూర్వానుభవం ఉంటే మంచిది.

తమ విద్యార్హతలను, పూర్వానుభవమును తెలుపుచూ, ఈనెల 30 వ తేదీలోపల దరఖాస్తులు మాకు చేరునట్లు పంపవలెను.

దరఖాస్తులను గురించి ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

నెం. 7, తంబుచెట్టివీధి, మద్రాసు-1.

జనరల్ మేనేజరు, భారతి.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద శు॥ షష్ఠి 1965 సం. సెప్టెంబరు 16 గురువారం గురుఋషి: తె. 4—50; కృత్తిక; రా. 1—18 వర్జ్యం: తె. 1—19 మొదల 2—54 వరకు.

1965సం. సెప్టెంబరు 17 శుక్రవారం శుక్ర: షష్ఠి: తె. 3—23; రోహిణి: రా. 12—32; వర్జ్యం: రా. 4—46 మొదలు 6—19 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద శు॥ షష్ఠి
గురు వారం

ఫైనాన్స్ కమిషన్ నివేదికపై నిర్ణయాలు

—:o:—

నాల్గవ ఫైనాన్స్ కమిషన్ తమ నివేదికను సమర్పించడం, దానిమీద ప్రభుత్వం తన నిర్ణయాలు ఏమిటో చేసి ప్రకటించడం పూర్తి అయింది. అందువల్ల ఇప్పుడు రాష్ట్రాలు తమ తమ ఆర్థిక స్థితి గతులనుగురించి, ప్రజాళికకు సంబంధించిన మదింపులను గురించి ధైర్యంతో ముందు ఆలోచనలు చేసుకోవచ్చు. అయితే ఇందుమూలంగా రాష్ట్రాల కోరికలన్నీ తీరకపోవచ్చు. కాని మొత్తంమీద [illegible] పార్శ్వులు వానిపై [illegible] నిర్ణయాలు బాగుండి [illegible] మాత్రం అనడానికి వీలు [illegible]

[illegible] ఫైనాన్స్ కమిషన్ చేసిన సిఫార్సులు వానిపై ప్రభుత్వ నిర్ణయాలు బాగున్నా [illegible] చెప్పవలసి ఉంది

ఎందుచేత నంటే (1) రాబడి మన మొత్తంలో రాష్ట్రాలకు ఇచ్చే వాటా 66 2/3 శాతం ఏర్పాటు నుంచి 75 శాతానికి పెంచబడింది 2) యూనియన్ ఎక్సైజ్ సుంకాలవల్ల వచ్చే ఆదాయంలో పూర్వం 35 సరుకులమీద ఆర్జిస్తున్న సుంకాలు మాత్రమే రాష్ట్రాలమధ్య పంచేవారు ఇప్పుడు అన్నిరకాల సరుకుల మీదను విధించే ఎక్సైజ్ సుంకాల్లో రాష్ట్రాలకు వాటా పెడుతున్నారు 3) రాజ్యాంగంలోని 275 అధికరణంక్రింద రాష్ట్రాలకు ఇచ్చే గ్రాంటులు కూడా పెంచబడినాయి

ఇవి చాలా ప్రధాన మైన నిర్ణయాలు ఈ నిర్ణయాలు చెయ్యటంలో ప్రభుత్వం కమిషన్‌లోని మెజారిటీ సభ్యుల అభిప్రాయాలను, సిఫార్సులను దృష్టిలో పెట్టుకొన్నది అంతేగాక ఫైనాన్స్ కమిషన్ వారేమి, కేంద్ర ప్రభుత్వమేమి ఈ సందర్భంలో రాష్ట్రాల యోగక్షేమాలనుకూడా దృష్టిలో పెట్టుకొనే వ్యవహరించడం జరిగింది

నాల్గవ ఫైనాన్స్ కమిషన్‌కు మెమొరాండంను సమర్పించినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాబడిపన్నువల్ల వస్తున్న ఆదాయపు మొత్తాన్ని రాష్ట్రాల మధ్య ఎంపిణీకి పెట్టాలని సూచించింది. దీనివల్ల సమస్యలు [illegible] సమస్యలు [illegible] ఎంపిణీ [illegible] ఆదాయపు మొత్తాన్ని పంచడం పూర్తిగా జనాభా ప్రాతిపదికను బట్టి జరగాలని కోరివున్నది ఈ అభ్యర్థనను కేంద్రప్రభుత్వం గాని, ఫైనాన్స్‌కమిషన్ గాని అమోదించలేదు మూడవ ఫైనాన్స్‌కమిషన్ ఏర్పాటుచేసిన సూత్రాలనే అనుసరించి 80 శాతం జనాభా ప్రాతిపదికను, 20 శాతం వసూలు ప్రాతిపదికను రాష్ట్రాలకు పంచాలనే నిర్ణయించడం జరిగింది ఇది సబబుగా లేదు రాబడిపన్ను వసూలుఅన్నది ఆయా రాష్ట్రాల అభివృద్ధిసాధనబట్టి ఉంటుంది. ఇంతవరకు మన ప్రణాళికలలో అభివృద్ధి విషయంలో రాష్ట్రాల మధ్య అసమతౌల్యాన్ని తొలగించడానికి గట్టి కృషి జరగలేదు అందువల్ల ఈ రకమైన ఏర్పాటుసవ్యంగా తోచదు. కాబట్టి [illegible] కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వం అభ్యర్థనను దృష్టిలో ఉంచుకొని తగు సర్దుబాట్లు చెయ్యడానికి యత్నం చేయడం అవసరం.

ఎక్సైజ్ సుంకాలవల్ల వచ్చే మొత్తం పంపిణీ విషయంలో కూడా ఆంధ్రప్రదేశ్ చేసిన అభ్యర్థనలో ఒకటి అమోదించబడింది రెండవది అమోదించబడలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆదాయంలో పంపిణీకి పెట్టే మొత్తాన్ని 20 శాతం నుంచి 50 శాతానికి పెంచడం తగునని సూచించింది. అన్ని రకాల సరుకులమీద వేసే సుంకాలను పంపిణీకి పెట్టాలన్న సూచనను మాత్రం అమోదించారు కాని రెండవ సూచనను అమోదించలేదు

గ్రాంటుల విషయంలో రాష్ట్రాలకు ఎంత ఎంత మొత్తం ఇవ్వవలసింది నిర్ణయించబడింది. ఈ పద్ధతిని ఆంధ్రప్రదేశ్‌కు 13 కోట్ల 54 లక్షల రూపాయలు లభిస్తాయి ఇందులో మామూలు గ్రాంటుల క్రింద 7 కోట్ల 22 లక్షల రూపాయలు, 6 కోట్ల 29 లక్షల రూపాయలు అదనపు గ్రాంటులక్రింద ఇస్తారు ఈ అదనపు గ్రాంటులు ప్రభుత్వ సిబ్బంది జీతాలు పెంచినందువల్ల రాష్ట్రప్రభుత్వానికి తలెత్తిన అదనపు ఖర్చును భరించడం నిమిత్తంగా మంజూరు చేయబడుతున్నాయి ప్రొఫెసర్ కారే మదింపును అనుసరించి ఈ ఏర్పాటు జరిగింది

ఈ జరిగిన ఏర్పాట్లు అన్ని రాష్ట్రాలకు, ముఖ్యంగా మన రాష్ట్రానికి పెద్దగా సంతృప్తిని కలిగించకపోయినా, అసలు ఏమీ జరగ లేదని అనడానికి వీలు కలిగించదు.

జకార్తాకు సంచి పోకకు సోవియట్ ఆయుధాలు

భారత్‌లో దురాక్రమణకు ఒడిగట్టిన పాకిస్తాన్, అమెరికా

న్యూఢిల్లీ సెప్టెంబర్ 15.

భారత్‌లో దురాక్రమణకు ఒడిగట్టిన పాకిస్తాన్, అమెరికా ఆయుధాలనే కాక, సోవియట్ రష్యా ఆయుధాలను కూడా ఇండోనీసియా ద్వారా పొంది, వియత్నాంకు పడానికి చేసే ప్రయత్నాలను తిక్కుపనిగా అందనా చేయగలదని అభిజ్ఞ వర్గాలు భావిస్తున్నవి

ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో ఏ విధంగాను, ఎవ్వరూ నమ్మశక్యం కాని వ్యక్తి. చోద్యమైన నిర్ణయాలు చేయడంలో అతనికి అతనే సాటి. ఆసియా మొత్తానికి చిక్కులు తెచ్చి పెట్టగల ఘనుడుగా అతనను ఫిలిప్పీన్ రాజకీయవేత్త ఒకరు వర్ణించారు.

గతంలో సుకర్నోకు కావలసినంత ఆయుధ బలాన్ని సోవియట్ రష్యా సమకూర్చింది. కమ్యూనిస్టు చైనాతో సుకర్నో చేతులు కలుపక ముందు ఈ సహాయం జరిగింది. సుకర్నో నుంచి ఆయుధ సహాయం ఆయూబ్‌ఖాన్ పొందనున్న సందర్భంలో ఇండోనీసియా వద్ద కల సోవియట్ ఆయుధాల సంగతి కొంత తెలుసుకొనడం అవసరం.

సోవియట్ రష్యా నుంచి రకరకాల తుపాకులను, రాకెట్లను పెక్కు చిన్న రకం ఆయుధాలను ఇండోనీసియా సైన్యం పొందింది. ఇండోనీసియా నౌకా బలంలో కనీసం 25 సోవియట్ సబ్మెరీనులు ఉన్నాయి. ఇవి అంతగా అధునికమైనవి కాదు కాని, పాకిస్తాన్‌ను నైతికంగా బలపరచడానికి ఇవి ఉపయోగ పడగలవు. రష్యాకు చెందిన ఎం. ఇ. జి—19, ఎం. ఇ. జి.—21 రకాల జెట్లు, ఎం. ఇ.—4 రకం హెలికాప్టర్లు, రాకెట్లు వినియోగించ గల సైడ్ వైండర్ విమానాలు కూడా ఇండోనీసియాకు ఉన్నాయి.

సమిత్రా తిరుగుబాటు నాటినుంచి ఇండోనీసియా తన సైనిక బలాన్ని ఇంకా పెంచుకుంటున్నది. సోవియట్ నౌకలు, విమానాలు, ఆయుధాలతో ఇండోనీసియా ఈ నాడు ఆగ్నేయ ఆసియా మొత్తం మీద పెద్ద సైనిక బలం గల దేశంగా ఉంది.

అయితే ఈ ఆయుధాలకు లక్షలకొలది డాలర్లను రష్యాకు ఇండోనీసియా చెల్లించవలసి ఉంది. ఇంత వరకూ చెల్లించ లేదు. తమకంటే చౌక ధరకు కమ్యూనిస్టు చైనా ఆయుధాలు ఇవ్వజూపుతున్నందున, తాము ఇండోనీసియా చెల్లించ వలసిన సొమ్ముగురించి రష్యా మాసీ చూడబట్టు పూరుకున్నది. అయినా ఇప్పుడు మాస్కో తన పాటలంటే, చైనా నుంచి [illegible] సుకర్నోకు సమ్మతూ ఉన్నాయి.

పశ్చిమ రాజ్యాల పట్ల వ్యతిరేక ధోరణితో రష్యా ఇండోనీసియా చైనాలకు, వాటి కులకు, సైన్యాధికారులకు తగిన శిక్షణ కూడా ఇచ్చిఉంది. ఇలా అని ఇండోనీసియా తలచుకుంటే, తన మిత్ర దేశమైన పాకిస్తాన్‌కు తోడ్పడలేదని భావించరాదు. ఒకటి రెండు స్క్వాడ్రన్‌ల మిగ్ విమానాలు, కొన్ని యుద్ధపు పడవలు, ఒకటి రెండు సబ్మెరీన్‌లు పాకిస్తాన్‌కు సప్లయి చేసినా ఇండోనీసియాకు రాగల నష్టం పెద్దగా ఉండదు.

అయితే ఇలాంటి పరిణామం సంభవించినప్పుడు రష్యా, బ్రిటన్‌లు మిన్నకుండగలవా అని దౌత్య పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.

ఇండోనీసియాకు, మలేసియాకు మధ్య ఉన్న వివాదంలో భారత్ అది నుంచి మలేసియాను బలపరుస్తూ ఉంది. అందువల్ల ఇండోనీసియా భారత్‌పై కక్షను పెంచుకున్నది. భారత్ సామ్రాజ్యవాద దేశమని, పశ్చిమ రాజ్యాల బంటు అని విమర్శిస్తున్నది. ఆలాంటప్పుడు ఇండోనీసియా పాకిస్తాన్‌కు సహాయ పడడంలో ఆశ్చర్యంలేదు. కాగా భారత్—పాక్‌లకు ఆయుధ సహాయాన్ని బ్రిటన్ స్తంభింప చేసిన ఫలితం కూడా ఉండదు.

రష్యా, అమెరికాలకు భారత్ అభ్యర్థన

అమెరికా, రష్యాల ఆయుధాలు ఇతర దేశాల ద్వారా పాకిస్తాన్‌కు చేరకుండా చూడాలని రష్యా, అమెరికాలను భారత్ ప్రభుత్వం ప్రత్యేకంగా కోరిందని తెలుస్తున్నది.

అమెరికా నుంచి మధ్య ఆసియా రక్షణ వ్యవస్థ ద్వారా పొందిన ఆయుధాలను టర్కీ, ఇరాన్‌లు ఇప్పుడు పాకిస్తాన్‌కు సహాయంగా పంపుతున్నవి. రష్యా నుంచి ఇండోనీసియా పొందిన ఆయుధ సహాయాన్ని పాకిస్తాన్ పొందజాలున్నది.

సహాయంకోసం పాకిస్తాన్ ఆభ్యర్థన

టర్కీ, ఇరాన్‌ల వైఖరిపై విల్సన్‌కు రెండు దేశాల లేఖలు

లండన్, సెప్టెంబర్ 15: భారత్‌తో జరుగుతున్న పోరాటంలో సహాయంకోసం పాకిస్తాన్ చేసిన అభ్యర్థనపై టర్కీ, ఇరాన్ ప్రభుత్వాలు రెండూ తమ తమ వైఖరిని బ్రిటన్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్‌కు తెలియ జేశాయని బ్రిటన్ ప్రభుత్వవర్గాల వారు విన్న ఇక్కడ చెప్పారు.

టర్కీ ప్రధాని సయిత్ హయారీఉర్సు ప్లూ దగ్గర నుంచి, ఇరాన్ ప్రధాని అమీర్ అబ్బాస్ హోవేదా దగ్గర నుంచి శ్రీ విల్సన్‌కు లేఖలు వచ్చాయని వారు తెలిపారు. కాని ఆ లేఖలలోని విషయాలను వెల్లడించలేదు.

మధ్య ఆసియా రక్షణ కూటమిలో సభ్యులైన టర్కీ—ఇరాన్‌లకు బ్రిటన్ ప్రభుత్వం ఎలాంటి రాయబారాలను పంపలేదు.

భారత్ పాకిస్తాన్‌ల పోరాటానికి మధ్య ఆసియా రక్షణ ఒప్పందం వర్తించదని బ్రిటన్ అభిప్రాయ పడుతోంది. అయితే ఒప్పందానికి తమ సొంత అర్థాలేమిటో టర్కీ, ఇరాన్‌లే నిర్ణయించు కొనవలసి వుందని అధికార వర్గాలవారు అన్నారు.

టర్కీ, ఇరాన్‌లు పాకిస్తాన్‌కు సహాయం చేయకుండా నిరోధించడానికి బ్రిటన్ సంకల్పించిందన్న పత్రికా వార్తల విషయమై నిజానిజాలను తెలుసుకొనే నిమిత్తం ఇక్కడి పాక్ దౌత్య ప్రతినిధి శ్రీ అహా హిలాలే నిన్న కామన్వెల్త్ వ్యవహారాల శాఖకు వెళ్లారు.

జాంబియా విదేశాంగ మంత్రి శ్రీసైమన్ కాప్ పాన్సే నిన్న పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ హిలాలేమ, భారత ప్రతినిధి డాక్టర్ జీవరాజ్ మెహతాను, బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆర్థర్ బాటమ్లీని వేర్వేరుగా కలుసుకొని భారత్ పాకిస్తాన్‌ల పోరాటాన్ని గురించి చర్చలు జరిపారు.

జాంబియా అధ్యక్షుడు కెనెత్ కాండా ఈ బాటలో ఒక పనిచేస్తూ ప్రస్తుత వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడం కోసం చైనీయులూ, బ్రిటన్, కివ్వా, టాంజానియా, న్యూజిలెండ్‌లతో కామన్వెల్త్ బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

లండన్, సెప్టెంబర్ 15: భారత్‌తో జరుగుతున్న పోరాటంలో సహాయంకోసం పాకిస్తాన్ చేసిన అభ్యర్థనపై టర్కీ, ఇరాన్ ప్రభుత్వాలు రెండూ తమ తమ వైఖరిని బ్రిటన్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్‌కు తెలియ జేశాయని బ్రిటిష్ ప్రభుత్వవర్గాల వారు విన్న ఇక్కడ చెప్పారు.

టర్కీ ప్రధాని సయిత్ హయారీఉర్సు ప్లూ దగ్గర నుంచి, ఇరాన్ ప్రధాని అమీర్ అబ్బాస్ హోవేదా దగ్గర నుంచి శ్రీ విల్సన్‌కు లేఖలు వచ్చాయని వారు తెలిపారు. కాని ఆ లేఖలలోని విషయాలను వెల్లడించలేదు.

మధ్య ఆసియా రక్షణ కూటమిలో సభ్యులైన టర్కీ—ఇరాన్‌లకు బ్రిటిష్ ప్రభుత్వం ఎలాంటి రాయబారాలను పంపలేదు.

భారత్ పాకిస్తాన్‌ల పోరాటానికి మధ్య ఆసియా రక్షణ ఒప్పందం వర్తించదని బ్రిటన్ అభిప్రాయ పడుతోంది. అయితే ఒప్పందానికి తమ సొంత అర్థాలేమిటో టర్కీ, ఇరాన్‌లే నిర్ణయించు కొనవలసి వుందని అధికార వర్గాలవారు అన్నారు.

ఇది ప్రతీకార చర్యమాత్రమేనని అమె అన్నారు. ఢిల్లీలోని పాక్ హైకమిషనర్ విద్రోహ చర్యలో పాల్గొంటున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లయితే తగు చర్యలను తీసుకొంటామని అమె చెప్పారు.

శ్రీ వాజపాయీ అడిగిన ప్రశ్నకు శ్రీమతి మీనన్ జవాబిస్తూ ఢిల్లీలోని పాక్ హైకమిషనర్‌పై ఆంక్షలను ప్రతీకారచర్యగా విధించడం జరిగిందని, కరాచీలో మన హైకమిషనర్ విదేశీ దౌత్య ప్రతినిధులను కలుసుకొనడానికి పాక్ ప్రభుత్వం అనుమతించ లేదన్న వార్త నిజమేనని వివరించారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14— ఈ మధ్యాహ్నం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యకర్తల అత్యవసరంగా సమావేశమైంది. సభ్యులకు ఉథాంట్‌తో తాము జరిపిన చర్చలను వివరించి ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వారివైఖరిని, అభిప్రాయాలను తెలుసుకున్నారని తెలుస్తోంది.

ఢిల్లీలోని పాక్ దౌత్య సిబ్బందిపై ఆంక్షలు

రాజ్యసభలో శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 కరాచీలోని భారత హైకమిషన్ కార్యాలయం సిబ్బందిపై పాకిస్తాన్ ఎలాంటి ఆంక్షలను విధించినదో, అలాంటి ఆంక్షలనే భారతప్రభుత్వం న్యూఢిల్లీలోని పాక్ హైకమిషన్‌పై విధించిందని, విదేశాంగశాఖా సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఎ.బి. వాజపాయీ అడిగిన ప్రశ్నకు ఆమె ఈ సమాధానం ఇచ్చారు. భారత్ హైకమిషన్ ఇతర నిబేత దౌత్య బృందాలతో సంబంధాలు పెట్టుకొనరాదనికూడా పాకిస్తాన్ ప్రభుత్వం ఆంక్షపెట్టినదని శ్రీ వాజపాయీ అన్నారు.

శ్రీ ఎ.డి. మణి అడిగిన ప్రశ్నకు శ్రీమతి లక్ష్మీమీనన్ జవాబిస్తూ, పాకిస్తాన్ హైకమిషన్ సిబ్బంది సంచరించ్చే వారు నివసిస్తున్న ఏడు ప్రాంతాలకుమాత్రమే పరిమితం చేశామని బయటకు వెళ్లేటప్పుడు వారికి పోలీసు కాపలా ఉంటుందని వివరించారు.

పాక్ దౌత్య సిబ్బంది, తమ కార్యాలయానికి, విదేశాంగశాఖ కార్యాలయానికి మాత్రమే వెళ్లవచ్చునని ఆమె అన్నారు.

న్యూఢిల్లీలో బ్లాక్‌అవుట్ నిబంధనను పాక్ హైకమిషనర్ అమలు జరుపుతున్నారా లేదా అని శ్రీ సంతోష్‌సింగ్ అడిగారు.

ఒకసారిమాత్రం అమలు జరపకపోతే మనం హెచ్చరించామనిఇప్పుడువారుబ్లాక్‌అవుట్ నిబంధనను పాటిస్తున్నారని మంత్రి చెప్పారు.

1965 జూన్ 15వ తేదీనుంచి షిల్లాంగ్‌లోని పాకిస్తాన్ అసిస్టెంట్ హైకమిషనర్ కార్యాలయాన్ని మూసివేయవలసిందిగా భారత ప్రభుత్వం పాకిస్తాన్ హైకమిషనర్‌ను కోరినదని శ్రీ ఎ.డి. మణి ప్రశ్నకు సమాధానంగా శ్రీమతి మీనన్ తెలిపారు.

ఇది ప్రతీకార చర్యమాత్రమేనని అమె అన్నారు. ఢిల్లీలోని పాక్ హైకమిషనర్ విద్రోహ చర్యలో పాల్గొంటున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లయితే తగు చర్యలను తీసుకొంటామని అమె చెప్పారు.

శ్రీ వాజపాయీ అడిగిన ప్రశ్నకు శ్రీమతి మీనన్ జవాబిస్తూ ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌పై ఆంక్షలను ప్రతీకారచర్యగా విధించడం జరిగిందని, కరాచీలో మన హైకమిషనర్ విదేశీ దౌత్య ప్రతినిధులను కలుసుకొనడానికి పాక్ ప్రభుత్వం అనుమతించ లేదన్న వార్త నిజమేనని వివరించారు.

ఇండోనీసియా విమానం సర్వీసు నిషేధం

లోక్‌సభలో శ్రీ దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 15: భారత్‌కు ఇండోనీసియా 'గరుడ విమానాల రాకపోకలను తప్పనిసరిగా నిషేధించవలసివచ్చినట్లు, విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

జకర్తాలో లూటీకి గురిఅయిన ఎయిర్ ఇండియా సంస్థ కార్యాలయానికి ఎంత నష్టం జరిగిందీ తెలియలేదని ఆయన చెప్పారు.

"ఇండోనీసియా పౌర విమానయాన శాఖా మంత్రి సెప్టెంబర్ 11 వ తేదీన ఎయిర్ ఇండియా మేనేజర్‌ను భారత్ రాయబారి సమక్షంలో పిలిచి, ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా జకర్తాకు ఎయిర్ ఇండియా సంస్థ విమానం సర్వీసును రెండు వారాలపాటు నిలిపివేయవలసిందిగా సూచించారు. అయితే వాస్తవానికి ఎయిర్ ఇండియా సంస్థ ఈ సర్వీసును సెప్టెంబర్ 10 వ తేదీనే నిలిపివేసింది.

"ఈ చర్య పట్ల ఇండోనీసియా విదేశాంగ మంత్రిత్వశాఖకు తీవ్రమైన నిరసనను తెలుపవలసిందిగా ఇండోనీసియాలోని భారత రాయబారికి ఆదేశించాను.

"గరుడ" సంస్థ విమానాల వ్యవహారాలను చూడాలదని బొంబాయిలో ఎయిర్ ఇండియా సంస్థ సిబ్బంది నిన్న నిర్ణయించారు. జకర్తాలో ఎయిర్ ఇండియా కార్యాలయాన్ని ధ్వంసం చేయడంవల్ల, ఇండోనీసియా అధికారులు అవలంబిస్తున్న అనుచిత వైఖరివల్ల భారత దేశానికి గరుడ విమానం సర్వీసును నిలిపివేశాము." అని ఆయన వివరించారు.

సెప్టెంబర్ 13వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటలకు 300 మంది జకర్తాలోని ఎయిర్ ఇండియా కార్యాలయంలో చొరబడి, కుర్చీలు బీరువాలు మొదలైన వాటిని తగులబెట్టారని ఆయన చెప్పారు.

గుంపు, విధ్వంస కాండతో కూడిన ప్రదర్శనలు జరపకుండా ఇండోనీసియా అధికారులు నిరోధించలేక పోవడం శోచనీయమని, మన సిబ్బందికి రక్షణ కల్పించలేక పోవడం నివారకర్హమని ఆయన అన్నారు.

జకర్తాతో సంబంధాలు తెంచుకొనాలని సభ్యులవిజ్ఞప్తి

జకర్తాలో భారతీయ ఆస్తిపాస్తులను ఇండోనీసియాను విధ్వంసం చేయడం పట్ల పార్లమెంటులో నేడు పలువురు సభ్యులు ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. ఇండోనీసియా ప్రభుత్వం మద్దతుతోనే ఈవిధ్వంసకాండ సాధ్యమని వారు పేర్కొన్నారు.

ఇండోనీసియాతో దౌత్య సంబంధాలతో సహా అన్ని సంబంధాలను త్రెంచుకొనాలని వారు భారత ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు.

జకర్తాలోని ఎయిర్ ఇండియా సంస్థ కార్యాలయంపై ఇండోనీసియన్లు దాడిచేయడాన్ని గురించి శ్రీ పి. సి. బరూహా ప్రభృతులు ఒక సావధాన తీర్మానాన్ని ప్రతిపాదించినప్పుడు సభ్యులు పై విజ్ఞప్తిని చేయడం జరిగింది.

విదేశాంగ శాఖా మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ మాట్లాడుతూ, భారత రాయబార కార్యాలయం సిబ్బందికి, తదితర భారతీయ ఉద్యోగులకు రక్షణ కల్పించడంలోను, విధ్వంసకాండను నిరోధించడంలోను తన బాధ్యతను నిర్వర్తించడంలో ఇండోనీసియా ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని అన్నారు.

దౌత్య సంబంధాలను తెంచుకొనడానికి ఇది తగిన సమయంకాదని, పరిస్థితిని ప్రభుత్వం పరిశీలిస్తుందని, ఈ దశలో తొందరపడి ఏ చర్యను తీసుకోదని ఆయన చెప్పారు.

అండమాన్. నికోబార్ దీవుల భద్రత

రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15—అండమాన్, నికోబార్ దీవుల భద్రతను పటిష్టం చేయడానికి, వీలయిన చర్యలన్నింటిని తీసుకొన్నామని రక్షణ మంత్రి శ్రీ యశ్వంతరావు చవాన్ నిన్న రాజ్యసభలో శ్రీ సీతారామ్ జైపురియాకు తెలియజేశారు.

గత మార్చి నెలలో అండమాన్, నికోబార్ దీవుల ప్రాంతంలో రెండుసార్లు జరాంతర్గాములు కన్పించాయని, అవి వెంటనే అదృశ్యం కావడంతో ఏ దేశానికి చెందినవో తెలుసుకొనడం సాధ్యపడలేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని పరిశ్రమలకు పూర్తిగా రక్షణ సామగ్రి ఉత్పత్తి

ఆంధ్రప్రదేశ్ సంసిద్ధత

హైదరాబాదు, సెప్టెంబర్ 15: రాష్ట్రంలోని పరిశ్రమలను రక్షణ సామగ్రి ఉత్పత్తికి మార్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రక్షణ శాఖకు సంసిద్ధతను తెలియజేసిందని ఆర్థిక, పారిశ్రామిక శాఖా మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి వెల్లడించారు.

నిన్న ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలి లక్ష్యసాధన సమావేశంలో మాట్లాడుతూ శ్రీ చెన్నారెడ్డి ఈ విషయం చెప్పారు ప్రస్తుతి లక్ష్యసాధన పట్టికలో ప్రభుత్వానికి మండలి చేయగల సహాయాన్ని గురించి చర్చించేందుకు ఈ సమావేశం జరిగింది.

ముడి పదార్థాలన్నిటిలోను దేశాన్ని స్వయం పోషకం చేయడానికి పారిశ్రామికవేత్తలు పూనుకోవాలని, ధరలను తక్కువగా ఉంచడంలో వర్తకులు సహకరించాలను ఇబ్బందులను ఎదుర్కొనడానికి సిద్ధం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత యుద్ధానికి పాకిస్తానే కారణం

వినోబాజీ ప్రకటన

మొకామె (బిహార్) సెప్టెంబర్ 15: భారత, పాకిస్తాన్ దేశాల మధ్య జరుగుతున్న సంఘర్షణను పరిశీలించిన విమ్మట, ఈ యుద్ధాన్ని పాకిస్తాన్ మనపై రుద్దినదని తనకు పూర్తిగా నమ్మకం కలిగినట్లు ఆచార్య వినోబాభావే ప్రకటించారు.

ఒక బహిరంగసభలో ఆచార్య భావే ప్రసంగిస్తూ ఈ పోరాటంలో భారతప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తాము పూర్తిగా బలపరుస్తున్నట్లు అన్నారు.

"నేను ప్రభుత్వ చర్యలను బలపరుస్తున్నానంటే ఈ యుద్ధంపట్ల నేను సంతోషంతో ఉన్నానని అర్థంకాదు. యుద్ధం కొనసాగించటం భారతప్రభుత్వానికి ఆనంద దాయకంకాదని, నాకు తెలుసు. దానిని ఆపివేయటానికి ఏదో మార్గం వెతకాలి. అయితే ఇప్పుడు జరుగుతున్న సంఘర్షణల దృష్ట్యా నాకు ఏ పరిష్కార మార్గం కనబడటం లేదు. ఈ యుద్ధం ఎంతకాలము కొనసాగుతుందో నేను చెప్పలేను

"రేడియోలో ప్రసారమౌతున్న వార్తలను అందరూ శ్రద్ధగా వింటుండండి. ఇరుపక్షాలకు నష్టాలు, మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. ఒక సంఘర్షణలో పాకిస్తానీయులు 100 మంది చనిపోగా భారతీయులు 50 మందే ప్రాణాలు కోల్పోయారని విని బహుశా మీరంతా సంతోషపడవచ్చు. అది సత్యం. దీనికి ఆ పోరులో 150 మంది మనవారు మరణించారనే భావించాలి" అని వినోబాజీ అన్నారు.

"క్రమం 18 సంవత్సరాలకుముందు మనమంతా (అంటే భారత పాకిస్తాన్ ప్రజలు) ఒకే దేశస్థులం. పాకిస్తాన్‌లో ఒక కోటి మంది హిందూవులు ఉన్నారు. భారత దేశంలో 5 కోట్ల మంది ముస్లింలు ఉన్నారు. తతాబ్దాలుగా మనమందరం కలిసిమెలిసి జీవించాం. అందుచేత ఈ పోరాటంలో ఏ దేశస్థుల అధికంగా మరణించారనే ప్రసక్తి లేదు. రెండు దేశాలలోను సమానంగా బాధింకు లోనవుతున్నారు. అందుచేత ఈ యుద్ధం ఆగిపోవాలని మనందరం భగవంతుని ప్రార్థించుదాము".

భారత్, పాక్‌ల మధ్య కామన్వెల్త్ దౌత్యం

బ్రిటిష్ అధికారుల వ్యాఖ్య

లండన్, సెప్టెంబర్ 14: ఉథాంట్ రాయబారం విఫలమైతే, భారత, పాకిస్తాన్‌ల మధ్య కామన్వెల్త్ దేశాలు మధ్యవర్తిత్వం వహించ వచ్చునని 'గార్డియన్' పత్రిక ప్రచురించిన వార్త 'పూర్తిగా పూహాగాన' మని బ్రిటిష్ అధికార వర్గాల వారు వ్యాఖ్యానించారు.

యుద్ధ విరమణ సాధనకు ఉథాంట్ కృషికి తన మద్దతును బ్రిటిష్ ప్రభుత్వం మరో మారు తెలియ జేసింది.

భారత, పాకిస్తాన్‌ల మధ్య సంఘర్షణను నివారించడంలో సమితి జరుపుతున్న రాయబారం విషయంలో ఆస్ట్రేలియా తటస్థ విధానాన్ని అవలంబించింది.

ఈ విషయంలో జోక్యం చేసికొనకపోవడమే ఉత్తమమన్న ప్రధాన మంత్రి రాబర్ట్ మెంజెస్ వాదాన్ని ప్రజాప్రతినిధుల సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కాల్వెర్ సమర్థించారు.

—:o:—

కొన్ని ప్రాంతాలలో విమానాల రాకపోకలు నిషేధం

భారతప్రభుత్వం ఉత్తరువు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15: శాంతి భద్రతల దృష్ట్యా దేశంలోని కొన్ని ప్రాంతాలలో విమానాల రాకపోకలను నిషేధిస్తూ భారతి ప్రభుత్వం నేడొక ఉత్తరువు చేసింది.

విమాన ప్రయాణాలు నిషేధించబడిన ప్రాంతాలు గుజరాత్, రాజస్థాన్, పంజాబ్ లలో ఉన్నాయి. నిషిద్ధ ప్రాంతాలకు సంబంధించిన నిబంధనలకు అనుగుణంగా మినహా ఇతరత్రా ఏ వ్యక్తి ఆ ప్రాంతాలపై విమానాలను నడపరాదు. లేదా విమానాలు నడుపడానికి తోడ్పడరాదు.

ప్రతి 20 మందికి ఒకడు సైనికుడు

ఇస్లాంపూర్ గ్రామం విశిష్టత

గుర్గావన్, సెప్టెంబర్ 14: ఇక్కడకు మూడు మైళ్ల దూరంలో ఉన్న ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన 20 మంది వ్యవసాయులు ప్రస్తుతం భారత సైన్యంలో పని చేస్తున్నారు. అసలు ఆ గ్రామం జనాభా సంఖ్య 400 మాత్రమే.

పంజాబ్ సంక్షేమ శాఖామంత్రి శ్రీ చందూరామ్ నిన్న ఆ గ్రామాన్ని సందర్శించి మాతృభూమి రక్షణకు ఆ గ్రామీణులు చేస్తున్న సేవను కొనియాడారు.

భారత, పాక్ లమధ్య సంఘర్షణ

రష్యా హెచ్చరిక చైనాకు కూడా వర్తింపు

మాస్కో, సెప్టెంబర్ 14: భారత, పాకిస్తాన్‌ల సంఘర్షణలో ఇతరుల జోక్యానికి సంబంధించి నిన్న టాస్ వార్తా సంస్థ చేసిన హెచ్చరిక ప్రసంగంలోని ఏ దేశానికైనా వర్తిస్తుందని మాస్కోలోని కొంత మంది విదేశ రాయబారులకు సోవియెట్ విదేశాంగ శాఖ అధికారులు వివరించినట్లు తెలిసిందని పి. టి. ఐ. విశేషాలు తెలియజేస్తున్నాడు.

పాకిస్తాన్‌ను సమర్థిస్తూ, ఉద్రేకాన్ని రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్న చైనాకు కూడా యీ హెచ్చరిక వర్తిస్తుందని ఇక్కడి పరిశీ

ఇండోనేసియాతో సంబంధం త్రెంచుకోవాలి

రాజ్యసభలో అని పక్షాల సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14—ఇండోనేసియా ప్రభుత్వం ఆధ్వర్యాన ఆ దేశంలో జరుగుచున్న భారత వ్యతిరేక ప్రదర్శనలు బుధవారం జకర్తా ప్రభుత్వంలో దౌత్య సంబంధాలను తెగత్రెంచుట చూడవలసి వచ్చినట్లు నేడు సభ్యులందరూ విజ్ఞప్తి చేశారు.

ఇండోనేసియా ప్రభుత్వమాని ఏలాంటి లక్షణము పాటించకపోయినప్పటి భారత్ దౌత్య సిబ్బందిని మొదటగా ఉపసంహరించి నట్లయితే వెనుకకు రప్పించవలసినదని అన్ని పక్షాల సభ్యులు కోరారు.

దానికై విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ మాట్లాడుతూ అవసరమైతే న్యాయమారించడం హర్షణీయంకాదన్నారు.

దాని ఇండోనేసియాలోని పరిస్థితిని బట్టి కొన్ని చర్యలను తీసుకోగలమని ఆయన సూచనప్రాయంగా తెలియజేశారు.

కైరోలో పాక్‌కు చుక్కెదురు

భారత్‌ను ఖండించడానికి నాసర్ వైముఖ్యం

